# GOVT. DEGREE COLLEGE, RAJAMPETA, ANNAMAYYA DT.

## DEPT. OF ZOOLOGY – BEST PRACTICES

## 2021-22



## రాజంపేట విద్యార్థి ప్రతిభ

### ఏపీ పీజీసెట్‌లో శివప్రసాద్‌కు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు



తల్లి పద్మావతితో శివప్రసాద్

**రాజంపేట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఏపీ పీజీ సెట్ ఫలితాల్లో రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కె.శివప్రసాద్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. కెమికల్స్ విభాగంలో 100కి 94 మార్కులతో మొదటి ర్యాంకు, లైఫ్ సైన్సు విభాగంలో 100కి 74 మార్కులతో 61వ ర్యాంకు సాధించారు. ఓబులవారిపల్లి మండలం కటికంవారిపల్లికి చెందిన ఈయన రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది బీజెడ్సీ పూర్తి చేశారు. ఈయన తండ్రి రామయ్య చిన్నతనంలో చనిపోగా, తల్లి పద్మావతి అన్నీ తానై దర్జీ వృత్తిని చేస్తూ కష్టపడి చదివించారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించి కూడా పీజీ సెట్ రాశానని, అందులో కూడా మంచి మార్కులొచ్చాయని, సీటు వస్తుందని ఆశిస్తున్నానని శివప్రసాద్ తెలిపారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తి చేయాలన్నది తన లక్ష్యమని పేర్కొన్నారు.






Donated money to the top scorers






# సైనికుల త్యాగంతోనే కంటినిండా కునుకు

**ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ కెప్టెన్ చంద్రశేఖరరెడ్డి**

రాజంపేట టౌన్: దేశాన్ని కంటికి రెప్పలా కాపాడే సైనికుల త్యాగం వల్లే ప్రజలంతా కంటినిండా నిద్ర పోగలుగుతున్నారని ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ కెప్టెన్, పట్టణ ప్రముఖ వైద్యులు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఐఎల్ఎన్ చంద్రశేఖర్, ఎన్‌సీసీ అధికారి మేజర్ విజయభాస్కర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయుధ దళాల పతాక దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1949 డిసెంబర్ 7 నుంచి సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి భారత సైన్యంలో పని చేస్తూ యుద్ధంలో వీరమరణం పొందిన వారి కుటుంబాలకు, పదవీ విరమణ పొందిన వారి సంక్షేమం కోసం ప్రతి ఏడాది సాయుధ దళాల నిధిని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ తరపున చంద్రశేఖర్‌రెడ్డి రూ.25 వేలను విరాళంగా ఇచ్చారు. ఎన్‌సీసీ విద్యార్థులు పట్టణంలో విరాళాల సేకరణను చేపట్టారు.


రూ.25 వేలను విరాళంగా ఇస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

**సాయుధ దళాల ధ్వజ దినోత్సవం**

రాయచోటిటౌన్ : రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం జాతీయ సాయుధ దళాల ధ్వజ దినోత్సవాన్ని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మున్నా నాయక్ ప్రారంభించారు. భారత సాయుధ దళాలు, నాకు ఇష్టమైన సాయుధ యుద్ధ వీరుడు అనే అంశాలపై వివరించారు. అనంతరం ఎన్‌సీసీ కేడెట్‌లతో కలిసి యుద్ధంలో అసువులు బాసిన, గాయపడిన యుద్ధ వీరుల పిల్లల విద్య, పోషణ కోసం విరాళాల సేకరణ నిర్వహించారు. ఎన్‌సీసీ లెఫ్టినెంట్ వెంకటరమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

2021/12/8 11:16

Donated money to the Armed forces







Donated exam kit to the students







**Donating Free medicines to the staff & students**



**Donating prize money and appreciation certificates to the advanced students**